# చీర వేసి చేర దీస్తే

**"తెల్లారిపోయింది**
**పల్లె లేచింది**
**పల్లియలో ప్రతీ ఇల్లు**
**కళ్ళు తెరచింది"** అన్న కృష్ణశాస్త్రి పాటలోలా అప్పుడే నిద్రలేచిన లావణ్య, మంగళసూత్రాలు కళ్ళకద్దుకొని, పక్కనే నిద్రిస్తున్న భర్త పాదాలకు నమస్కరించి వంటింట్లోకి వెళ్ళింది. లావణ్య లేచిన అలికిడి విని లేచిన ప్రకాష్ ఆమె చేష్టల్ని చూసి చికాకుపడ్డాడు. 'తాను ఆనాడు ఆమె చీరవేసి, చేరదీస్తే ఏమిటిలా మారిపోయింది. మహా ఇల్లాలూ, మహాపతివ్రతలా సమాజంలో అందరి మెప్పు పొందాలని గామోలు. వీల్లేదు. అలా జరగడానికి వీల్లేదు. ఆమె ఎన్నటికీ అలాకాకూడదు. ఆమె అలా అయితే తన పని గోవిందా గోవింద. పూర్వకాలంలోని పురాణ స్త్రీలలా ఏమిటిదంతా? విదేశీ అలవాట్లతో దేశమంతా విలాసాల్లో మునిగి తేలుతుంటే, పతివ్రతలూ, పాతివ్రత్యాలూ లాంటి పాతపోకడలేంటి. ఎంచక్కా కాలేజీ గరల్స్ దగ్గరనుంచీ బొట్టూ, గాజులూ తీసేసి ఎంతగా ఎదిగిపోతున్నారు. తన భార్య పతివ్రత అని చెప్పుకుంటే ఎంత నామర్దాగా ఉంటుందీ రోజుల్లో! సొసైటీలో సోషల్‌గా మూవ్ అవుతుంటేనే మజాగా ఉంటుంది. కులమతాలెలాగోలా కొట్టుకు పోయేలా చేసి హైందవ సంప్రదాయాన్ని హిందూ మహా సముద్రంలో కలిపే శక్తులకు పాత భావాలతో రాగాలు తీస్తూ కూర్చుంటే రోగాలబారిన పడడం తప్ప ఏం ప్రయోజనం ఉండదు. బాగా డబ్బు సంపాదించడమే మనిషి ధ్యేయం కావాలి గానీ,



**షణ్ముఖశ్రీ**

ఈ పిచ్చి పిచ్చి సంప్రదాయాల చట్రంలో ఇరుక్కోకూడదు. డబ్బులేని వాళ్ళను వెర్రి వెధవల్ని చూసినట్లు చూస్తుందీ సమాజం. సమాజం కోసం మనం జీవించాలి కానీ, మనకోసం సమాజం జీవించదు. అందుకేగా తను మొదట్నుంచీ ప్లానింగ్‌లో ఉంది' అంటూ ఆలోచిస్తూ బాత్‌రూమ్‌కు నడిచాడు. కాలకృత్యాలనంతరం హాల్లో పేపరు చూస్తూ కూర్చున్నాడు. లావణ్య చక్కగా పమిట నిండుగా కప్పుకొని వచ్చి, కాఫీ కప్పు అందించింది. ముభావంగా కప్పందుకుని గడగడా కాఫీ తాగేసి, గబగబా పేపరు చదవసాగాడు ప్రకాష్. "ఏం మొగుడురా నాయనా" అనుకుంటూ ముసి ముసిగా నవ్వుకుంటూ తన పాతివ్రత్య భంగిమలతో లోపలికి నడిచింది లావణ్య.

❋ ❋ ❋

అసలే చలికాలం. అందులోనూ పెళ్ళికాని కుర్రాడు. ఈ రోజుల్లో ఎంతమంది కుర్రాళ్ళు పెళ్ళి ఘడియవచ్చి, పెళ్ళికూతురు నెత్తిమీద "జీలకర్ర, బెల్లం" పెట్టేదాకా ఆగగలుగుతున్నారు. అలాంటి ఆగలేని కుర్రాళ్ళలో ఒకడే ఈ ప్రకాష్. ఇతని ధ్యాసంతా సుఖాలమీద, సంపాదన మీద. ఏకైక పుత్రుడని తల్లి తండ్రులు ఎక్కడలేని స్వేచ్ఛనివ్వడంతో తన ఇచ్చానుసారం సంచరిస్తున్నాడు. ఎంతయినా తల్లిదండ్రులు కదా! ఆనోటా, ఈనోటా తమ కుమార రత్నం యొక్క సుఖసంతోషాల ప్రతిభా విశేషాలు తెలుసుకొని, మధ్య మధ్య మందలిస్తూనే ఉన్నారు. ఏం లాభం? ఎప్పుడో మంద భాగ్యుడైనాడు. మొక్కయి వంగనిది మానై వంగుతుందా? మనశ్శాంతి కరువైన తల్లి తండ్రులు తీర్థయాత్రలకు వెళ్ళారు. అతగాణ్ణి కూడా రమ్మన్నారు. దైవదర్శనాలవలన, తమ కుమారుని జీవితం బాగుపడుతుందేమోనని ఆశించి. ససేమిరా రానన్నాడు. ఇది తన వయసుకు తగిన పని కాదన్నాడు. బుద్ధిగానే ఉంటానులెమ్మని ఓ డైలాగ్ కొట్టి వాళ్ళను ట్రయినెక్కించాడు. ఇక తన ట్రయిను కదిలించాడు విలాసంగా.

❋ ❋ ❋

తనకు లభించిన ఈ అవకాశం వలన, ఇంటిపట్టున ఉండాల్సిన పని లేనందున, సెక్స్‌వర్కర్ల తలుపులు బాదసాగాడు. శృంగార

# కల్యాణమాల

అనేకమంది పాఠకులు కోరుతున్న విధంగా మన ప్రియదత్త వారపత్రికలో 'కల్యాణమాల' అన్న శీర్షికన వివాహ వేదిక ప్రారంభిస్తున్నాము.

ఈ శీర్షికను చెన్నపట్టణంలో ఉంటున్న ఒక ప్రముఖ మహిళ (ఫోన్ : 044-28150746) నిర్వహిస్తారు. అలాగే హైద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, చెన్నై నగరాల నుండి కూడా మరికొందరు సహకరించగలమని తెలియపర్చారు.

మీ ఇంట్లో వివాహం కావలసిన అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు ఈ క్రింద ఇచ్చిన కూపన్లో పూరించి మాకు పంపించవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.

– ఎడిటర్

గమనిక : తప్పుడు సమాచారం అందజేసేవారు పొందే ఫలితాలకు, మాకెటువంటి బాధ్యత ఉండదని గమనించాలి.

<u>వరుడు కావలెను</u> :

1. V.V. Telugu 5'5, M.A. Eco, C, C+, C++ Very fair, పూర్వాషాఢ, No Parents seeks........... SNB - Tamil Brahmins also preferred. Ph : 28150746
2. A.N. Telugu 5" fair, good taking, M.A., Working. భరద్వాజ, రోహిణి, SNB 28150746
3. ఆరువేల నియోగి 23.12.76 5" 4 ఉత్తరాషాఢ 2వ పాదం MB.M. వామకాయన విశ్వామిత్ర గోత్రమ్ Not Working Niogionly Ph : 28150746
4. V.V. Telugu 5.5" V. Fair శాండిల్యస, శతభిషమ్ 30.1.79 working in Chartered Bank SNB
5. V.V. Telugu 5.4" V. Fair, కానరస, రోహిణి 30.3.82, M.Sc., V.V. only Contact : 28150746 For Further information Contact : 28150746

<u>వధువు కావలెను</u> : 2850746 నెం. సంప్రదించండి.

1. AN భరద్వాజ 3.3.72 7.20 5.6" Covancys.
2. AN భరద్వాజ 30.12.73 5.4" శతభిషమ్ Computer Work SNB
3. V.V. Telugu, ఆరుద్ర, కుతుస్వ, 5.8" C.A. SNB want working girl.
4. V.V. 5.8" రోహిణి, కాశ్యపస 28.6.73 Accounts Officer
5. V.V. 6.1" రేవతి 23.7.73 B.E., MBA in Bombay కౌండిన్యస
6. V.V. 5.4" కౌండిన్యస, రేవతి 24 Years, Microsoft in Bangalore Vaideeki only
7. V.V. కౌశికస 180cm 14.4.78, ఆశ్లేష 3వ పాదమ్ Working in Horlicks.
8. V.V. వసిష్ఠ 5.8" పునర్వసు 24.3.72 Working in Shell India, Coimbatore.
9. V.V. ఉత్తర 1వ పా 5.8" Working as Teacher in Jann School
10. V.V. 5.7.75 TCS 34 Years 6" Vizag
11. V.VPho 5.6" పునర్వసు, గౌతమ oct-69 Ranbaxy

A N - ఆరువేల నియోగి V V - వెలనాటి వైదీకి

## ప్రియదత్త కల్యాణమాల

పేరు..............................వయస్సు..........నక్షత్రం ...............
పుట్టినతేది...................గోత్రం ..........................................
విద్య............... ఉద్యోగం.................నెల/సం. ఆదాయం.............
తండ్రి పేరు.........................తల్లిపేరు ....................................
అన్నలు ☐ అక్కలు ☐ తమ్ముళ్ళు ☐ చెల్లెళ్ళు ☐
చిరునామా :..........................................................................
.........................................................................................
ఫోన్ నెం. :................................ పిన్ : ...................................



# గమ్యం చేరేలోగా...

నిప్పులో నిప్పుగా
గాలిలో గాలిగా
నీటిలో నీరుగా
మట్టిలో మట్టిగా
అనూహ్యంగా ప్రమాదాల్లో
అనేక ప్రాణాలు
అనంతయాత్రలో ఆకాశమార్గాన!
గమ్యం చేరేలోగా
ఒక్కోసారి కబళించే వేగం
కన్నీటి స్నానం చేసినా
ఎక్కడా ఆగిపోదు
కదిలే మనిషి చుట్టూ
ఎటు చూసినా సంచలనమే,
అవిచ్ఛిన్నంగా శ్వాసించే
మనుగడ ఒక్కోసారి
ప్రమాదాల అంచులపై
హఠాత్తుగా మాసిపోతుంది!
నిరంతర జీవన్మరణ వలయంలో
ప్రమాదమొక నెపం,
అక్కడ లిఖించుకునే
అంతిమ అధ్యాయానికి
ఎవరు బాధ్యులని
ప్రకృతిని అడిగితే
మనిషిని చూపుతుంది!
అర్థాంతరంగా ముగిసే
జీవితాల కొలమానమెంత?
హంతకుల చేతిలోని
ఆయుధాల నేరమెంత?
"విధివంచితుల"నుకుని
చేతులు దులుపుకోకపోతే
వారసుల శేషజీవితం కొనసాగదు,
నిత్యం జాతీయ రహదారుల మీద
మనిషిని శ్వాసిస్తున్న వేగంతో
జాతీయమవుతున్న ఆకస్మిక
మరణాలు!!

– నిఖిలేశ్వర్

రసాస్వాదనలో, శృంగార వీధుల సంచారంలో ఓ సెక్స్ వర్కర్ లావణ్య ఇతణ్ణి అమితంగా ఆకర్షించింది. పైగా ఆమె వచ్చిననాడు తొలి విటుడు ప్రకాషే కావటం మరో విశేషం. ఆమెకు కూడా ఇతడి మీదే మనసైంది. ఎలాగైనా ఒకరికొకరు విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకోవాలని నిర్ణయించుకున్నారు. తీర్థ యాత్రల నుండి వచ్చిన తల్లితండ్రులకు తను లావణ్య అనే యువతిని ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని చెప్పాడు. ఏ దేవుడో కరుణించబట్టే, తమ తీర్థయాత్రలు ఫలించబట్టే పిల్లవాడిలో మార్పు వచ్చిందని ఉబ్బిపోయి, పెళ్ళయితే చెడు తిరుగుళ్ళు మాని ఇంటిపట్టునే ఉంటాడని ఆశించి, పైగా ఈ రోజుల్లో కుల గోత్రాలుగానీ, మీనమేషాలుగానీ చూడ్డం మర్యాదకాదని భావించి ఈ పెళ్ళికి అంగీకరించారు. ఆ సెక్సువర్కర్ల యూనియన్ వారికి మరియు వారికి సంబంధించిన నాయకులకు పెద్దమొత్తంలో డబ్బు చెల్లించి, ఓ పవిత్ర దేవాలయంలో లావణ్య మెళ్ళో మూడు ముళ్ళూ వేశాడు ప్రకాష్. తల్లితండ్రుల కళ్ళు చమర్చాయి తమ కుమారుడు ఇంటివాడైనందుకు. అనేక శోభనాల అనంతరం జరిగిన పెండ్లే అయినా, పెద్దల కోసం వాళ్ళు పెట్టించిన గర్భాదాన ముహూర్తానికే ఆ ఇద్దరూ గదిలోకి నెట్టబడ్డారు. పూర్వానుభవం వలన, లైంగిక సూత్రాల (కండోమ్స్)తో అలౌకిక ఆనందాన్ని పొందారు. అంతే అప్పట్నుంచీ ఇంట్లోని ముసలాళ్ళు 'ఒక్క నలుసు పుడితే బాగుండు' అంటూ గొణగడం మొదలెట్టారు. నలుసూ లేదు పులుసూ లేదు అంటూ విసుక్కోసాగాడు ప్రకాష్. లావణ్య మాత్రం తను సంతానవతి కావాలని ఉవ్విళ్ళూరుతోంది. అయితే కండోమ్స్‌తో ఆమె డ్రీమ్స్‌కు కళ్ళెం వేస్తున్నాడు. ఇంకా ఇలానే సంతానం సంతానం అంటూ సంగీతం మొదలెడితే పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించేస్తానని బెదిరించసాగాడు. ఇలా కొంతకాలం గడిచి పోయింది.

* * *

ఏదో పెద్ద వ్యాపారం తలపెట్టినట్లు కొన్నాళ్ళు మద్రాసు మహానగరంలో కాపురం పెట్టకతప్పదన్నట్లు తల్లితండ్రులకు చెప్పి ఒప్పించి వాళ్ళ దగ్గర ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకొని, లావణ్యను తీసుకొని మద్రాసులో మకాం పెట్టాడు. ఆ వెంటనే తన ప్రతిభా చాతుర్యాలతో ఆమెను ఉక్కిరిబిక్కిరి చేయడం ఇష్టంలేక, భార్యాభర్తల అనురాగబంధాన్ని ఓ చక్కని సాంఘిక చిత్రంలా సాగించాడు. ఓ నెల గడవగానే, తన లక్ష్యసాధనవైపు దృష్టి సారించాడు. పట్టణంలో బాగా పలుకుబడి ఉన్న వ్యక్తులతో స్నేహసంబంధాలను పెంచుకున్నాడు. వారి ద్వారా ప్రభుత్వ కాంట్రాక్టులు పొంది, కోట్లు గడించాలని పథకం వేశాడు. డబ్బే ప్రపంచంగా భావించాడు ప్రకాష్.

ఒకనాడు లావణ్యను శోభనం నాటి రాత్రి అలంకారంతో తయారు కమ్మన్నాడు. ఏదో ఆనాటి ముచ్చటను అలా గుర్తు చేసుకోవాలనుకుంటున్నాడనుకొని, అసలే వేశ్యావాసన కలిగిన యువతి అయినందున జడ విరబోసుకుని, సంపెంగ నూనె రాసుకొని, సన్నజాజులు పెట్టుకొని, పెదవిప్పూతలు పూసుకొని, అత్తరు చల్లుకొని, సన్నని నడుమును నాజూకుగా తిప్పుతూ, పూసుకున్న కాటుకతో, గోళ్ళకు వేసుకున్న గోరింటాకుతో, ఆకుచాటు పిందెలా యవ్వనంలో మిలమిలా పుత్తడి బిందెలా మెరుస్తూ, ఎంతో హంగుగా, అతి పలుచని నైలాన్ గౌను మాత్రం వేసుకొని, అప్పటికే రకరకాల వంటల్ని సిద్ధంచేసి, ప్రకాష్‌కోసం ఎదురుచూస్తూ డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుంది లావణ్య. ఆ క్షణంలోనే ప్రకాష్ లోపలికి వచ్చాడు. వస్తూనే 'వెరీగుడ్' అంటూ స్నానానికి బాత్‌రూమ్‌కు వెళ్ళాడు. రాగానే ఇద్దరూ కలిసి, సరస సల్లాపాల సంభాషణలతో భోంచేశారు. ఆమె వంట పాత్రలు సర్దుకొని తిరిగి మళ్ళీ ఫ్రెష్‌గా కొద్దిగా మేకప్ చేసుకుంది.

"ముహూర్తం ఎప్పుడు?" అంటూ అతని దగ్గరగా వచ్చి అతని కళ్ళలోకి చూస్తూ అంది లావణ్య. అయితే మోహమాటం కొద్దీ 'అది ఎక్కువైనప్పుడు' అంటూ ఆమెను ప

గదిలోకి తీసుకెళ్ళాడు. అయితే అతను ఈ వికృతమైన సెక్స్ భావాలమీద వెక్సయి వున్నాడు. ఇప్పుడు అతనికి కావాల్సింది డబ్బు మాత్రమే! అతనికి తమలపాకుల చిలకన్ని అందిస్తూ, గతంలోని వికృత సెక్స్ జోక్సను విసురుతోంది. అతను పైకి నవ్వుతూ, లోపల ఆలోచిస్తున్నాడు. తలుపు చప్పుడయింది. ప్రకాష్ వెళ్ళి తలుపు తీసివచ్చాడు. ఓ వ్యక్తి సెంటువాసనతో, విస్కీ మత్తులో, ఏదో పెద్ద రిస్కు తీసుకొనే వాడిలా లోపలికి వచ్చాడు. "హలో! అరవింద్! కమాన్!" అంటూ లోపలికి ఆహ్వానించాడు ప్రకాష్.

ఎవరా ఈ కొత్త వ్యక్తి. ఇన్నాళ్ళు ఇటు వంటి వాళ్ళెవరూ తమ ఇంటికి రాలేదే అని అనుకొంటూ పరాయి మగాడి ముందు ఆ దుస్తుల్లో ఉండటం ఇష్టంలేక, బెడ్ మీదున్న దుప్పటిని ఒళ్ళంతా కప్పుకొని నిల్చుంది. వచ్చినతను ప్రకాష్ మాటలేం పట్టించుకో కుండా "ఒప్పించావా? ఓకేనా!" అంటూ పెద్దగానే అన్నాడు. "హుష్ అరవకు!" అంటూ అతని నోరు నొక్కాడు. ఇద్దరూ కలిసి బెడ్ రూమ్ సమీపించారు. లావణ్య అర్థంకాక భయంగా వణకసాగింది.

"ఏంటి లావణ్యా దుప్పటి కప్పుకున్నావ్" అడిగాడు ప్రకాష్.

"బాగా చలిగా ఉంది. నేను పడుకుంటాను" అంటూ బెడ్‌మీద వాలింది. ఏదో జరగకూడనిదేదో జరగబోతోందని ఊహించుకున్న లావణ్యకు ప్రకాష్ ధోరణి ఏమీ అర్థం కాలేదు.

"ఏంటే పడుకునేది. నిన్నంత డబ్బు పెట్టి కొనుక్కొని ఎందుకు పెళ్ళి చేసుకున్నా ననుకున్నావ్. తియ్యవే ఆ దుప్పటి" అంటూ లావణ్య వైపు క్రూరంగా చూస్తూ ప్రకాష్ ఆ దుప్పటి తీసేశాడు. విస్తుపోయింది లావణ్య.

"అరవింద్! ఇక అనుభవించు!" అంటూ గది బయటకు వెళ్ళి తలుపు గడియవేసి హాల్లోనే సోఫాలో కూర్చుండిపోయాడు ప్రకాష్.

అనుకోని ఈ సంఘటనకు షాకైంది లావణ్య. తిరిగి తన దుప్పటి తీసి కప్పుకొని పడుకుంది. అరవింద్ ఆమె దగ్గరగా రాబో యాడు.

"ఆగండి!" బిగ్గరగా అరిచింది భద్రకాళిలా.

ఆ కేకతో అదిరిపడ్డాడు అరవింద్. నిషా

## మెదడుకు మేత -40

మీ జి.కె. పవర్ ఎంత ఉందో పరీక్షించి చూసుకోండి. ఈ క్రింద ఇచ్చిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు క్రింది కూపన్‌లో వ్రాసి **'మెదడుకు మేత', ఎడిటర్, ప్రియదత్త, ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, *103/1*, లజ్ చర్చిరోడ్, మైలాపూర్, చెన్నయ్ - *600 004*** చిరునామాకు ఈ పత్రిక విడుదలైన 10 రోజుల్లోగా అందేలా పంపండి.

మా వద్ద గల కీ సొల్యూషన్స్‌తో సరిపడే ఆల్ కరెక్ట్‌గా రాసిన ఐదుగురు విజేతలకు ఒక్కొక్కరికి మూడు నెలల పాటు ప్రియదత్త వారపత్రికను పోస్టు ద్వారా ఉచితంగా పంపిస్తాము. విజేతలు ఐదుగురికన్నా ఎక్కువ మంది ఉంటే, లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుంది.

మీ సమాధానాలు క్రింద ఇచ్చిన కూపన్‌లో మాత్రమే పూర్తి చేసి, మీ చిరునామా వివరాలు నింపి, కవరులో పెట్టి మాకు పంపించాలి.

**1. జాతక కథలు ఏ ప్రాచీన భాషలో వ్రాయబడ్డాయి?**

**2. నదుల మధ్య భూమిగా గ్రీకు భాషలో పేర్కొన్న నాగరికతనేమంటారు?**

**3. హిరోషిమా-నాగసాకి బాంబుల ప్రళయం నుంచి బ్రతికి బయటపడిన వారికి జపనీస్ ఇచ్చిన పేరేమిటి?**

**4. ఏ తక్షశిల రాజు కాలం నాటి నాణేలు సెయింట్ థామస్ ఆ రాజ్యాన్ని దర్శించినట్లు ఆధారంగా నిలచాయి?**

**5. 1993లో నెల్సన్‌మండేలా నోబుల్ బహుమతిని ఎవరితోబాటు పంచుకున్నారు?**

*27-10-04 సంచిక మెదడుకు మేత-37 సమాధానాలు 1. యూసఫ్ అదిల్‌ఖాన్ 2. 'జా' 3. గోవింద వల్లభ్ పంత్ 4. లఖ్రాని 5. రాష్ బిహారిబోస్*

*ఆల్ కరెక్టుగా సమాధానాలు రాసినవారు టి. సుధాకర్, మంచిర్యాల. వీరికి ప్రియదత్త 3 నెలల పాటు పంపబడును.*

**- ఎడిటర్**

### మెదడుకు మేత - 40 కూపన్

**సమాధానాలు**

1. ..........................................................................
2. ..........................................................................
3. ..........................................................................
4. ..........................................................................
5. ..........................................................................

పేరు : ..........................................................................

చిరునామా : ..........................................................................

..........................................................................

.................................................. పిన్‌కోడ్ : ..............................

కొద్దిగా దిగింది. లావణ్య అతనివైపు భయం కరంగా చూస్తూనే "మీరెవరో నాకు తెలీదు. నన్నేం చేయకండి. నా భర్త ఇలా ఎందుకు మారాడో నా కర్థంకావడం లేదు. నేను సంసార జీవితాన్ని ఆశించి అతణ్ణి వివాహమాడాను. అప్పట్నుంచీ పతియే దైవమన్న మన ప్రాచీన సంప్రదాయాన్నను సరించి, అతణ్ణే నమ్ముకుని ఇల్లాలిగా జీవిస్తున్నాను. నా జీవితం నందనవనమైందను కొని భావించాను. కానీ, ఇతనిలో ఇంతటి నీచత్వం ఉందని అనుకోలేదు. సత్ప్రవర్తన కలిగిన పతుల పట్లనే పాతివ్రత్యం పాటించాలి గానీ, ఇలాంటి జులాయి వెధవల పట్లకాదు. ప్రతి మగాణ్ణి మహానుభావుడనుకోకూడదు. నేను చాలా మోసపోయాను. భార్యలను వ్యభి చారిణులుగా మార్చి సంపదను పోగేసు

కోవాలనుకునే భర్తలున్న దేశంగా మారడం శోచనీయం. ఏదో నా కర్మకాలి ఒక వేశ్యా గృహంలో చిక్కుపడిపోయాను. సమయానికి దేవుడిలా వచ్చి నన్ను ఆదుకొని, నన్నో గృహిణిని చేసి, నాకో గౌరవస్థానాన్ని కట్టబెట్టిన ప్రకాష్ అంటే నాకు ఎంతో ప్రేమా, ఎంతో గౌరవం. కానీ, ఇప్పుడు నాకర్థమైంది. ఇతను నన్ను వివాహం చేసుకోవడంలోని స్వార్థం. నన్ను అంగడి బొమ్మగా చేయడానికే కాని, అర్ధాంగిగా చూసుకోడానికి కాదని. మంచిగా, మనిషిగా, మర్యాదగా, బతకాలనుకునే వాళ్ళకు ఈ సమాజంలో స్థానం లేనప్పుడు నాలాంటి వాళ్ళు బతకడం అనవసరం" అంటూనే అక్కడే ఉన్న యాపిల్స్ కోసే కత్తితో పొట్టలో పొడుచుకోబోయింది. కట్టెలా, నిట్టనిలువునా నిల్చొని ఆమె మాటల్ని వింటున్న అరవింద్ వెంటనే తేరుకొని ఆమె చేతిలోని కత్తిని లాగేశాడు.

"తల్లీ నన్ను క్షమించు" అంటూ ఆమె కాళ్ళమీద పడ్డాడు అరవింద్. లావణ్య స్తబ్దురాలైంది అతని మాటలకు.

"ప్రకాష్ మాటెలా ఉన్నా నా కళ్ళు తెరిపించావ్. స్త్రీని అనుభవించడానికి మాత్రమే సృష్టించారనుకోవడం మగవాడి నీచత్వానికి నిదర్శనం. ఆమెలో దైవాన్ని సనాతన ధర్మాన్ని చూడగలగడం భాగ్యం. అది అందరికీ సాధ్యం కాదు. అందుకే దేశంలో ఇన్ని అఘాయిత్యాల మధ్య స్త్రీలు నలిగిపోతున్నారు. ఆడవాళ్ళూ మనుషులేనని వాళ్ళకూ ఓ మనసుందని చాలామంది మగాళ్ళు అనుకోరు. మాలాంటి వాళ్ళవలన, మీలాంటి స్త్రీలకు ముఖ్యంగా సంప్రదాయవాద్నాన్ని ఆశించే స్త్రీలకు చాలా అన్యాయమే జరుగుతోంది. మా వలన మగజాతి యావత్తూ తలదించుకోవాల్సి వస్తోంది. నేను ప్రకాష్‌కు బుద్ధి చెబుతాను. అతని కళ్ళు తెరిపిస్తాను. అతనిలోని ధన పిశాచిని, మగ అహంకారాన్ని తరిమేస్తాను. నీమీద అతనికి సెక్స్ వర్కర్ అన్న భావన ఇంకా పోలేదు. అందుకే ఇలా ప్రవర్తిస్తున్నాడు. "పెళ్ళి" అనే సదాచారాన్ని మనదేశంలో మన వాళ్ళు ఏర్పాటు చేసింది సభ్యతగా దాంపత్య జీవితాన్ని గడపమనే కానీ, ఇలాంటి విషయాలకు నిలయం చేయమనీ, సంసారంలో ప్రళయం సృష్టించమనీ కాదు. మీ పవిత్ర హృదయానికి జోహార్లు. దయచేసి ఆత్మ హత్యా ప్రయత్నం విరమించండి. ప్రకాష్‌కు జ్ఞానోదయం అయ్యేలా నేను చేస్తాను. పతిభక్తి కలిగిన భార్య లభించడం అతని పూర్వజన్మ సుకృతం. ఆ విషయంలో ప్రకాష్ అదృష్టవంతుడు" అంటూ తలుపుతీసి బయటకు వచ్చి అక్కడే సోఫాలో కూర్చొని దీర్ఘాలోచనలో కునికిపాట్లు పడుతున్న ప్రకాష్‌ను చాచి లెంపకాయకొట్టి చేయి పట్టుకొని లాక్కొచ్చి, లావణ్య కాళ్ళ మీద పడేసి జరిగింది చెప్పాడు అరవింద్. ప్రకాష్‌కు నోట మాట రాలేదు. అయోమయంగా చూడసాగాడు. ఏంచేయాలో తోచలేదు. పతివ్రత అయిన ఆమె, తనకోసం ఏ త్యాగమైనా చేస్తుందని ఆశించాడు. కానీ, ఇలా ఎదురు తిరుగుతుందని ఊహించలేదు.

"ఇంకా ఏమిటాలోచిస్తున్నావ్. ఆమెకు క్షమార్పణ వేడుకో. ఇక జన్మలో ఇటువంటి తప్పుడు పని చేయనని మాటివ్వు. లేదా భార్యను వ్యభిచారంలోకి దింపాడని నీమీద కేసు పెట్టి జైల్లో తోయిస్తా. ఆ జైల్లో కూర్చొని నోట్ల కట్టలు ఎలా సంపాదించవచ్చో ప్లాన్ చేద్దువుగానీ. ఈడియట్! పరువులేని దబ్బెందు కురా!" అన్నాడు మళ్ళీ అరవింద్. ఆ మాటలతో చలించిపోయాడు ప్రకాష్. "లావణ్యా నన్ను మనస్ఫూర్తిగా క్షమించు. నీలాంటి పవిత్రమైన భార్య నాకు దొరికినందుకు గర్వించాల్సింది పోయి, నిన్ను అగౌరపరిచాను. నేటి నుంచీ, పాత ప్రకాష్‌ను నీ మనసులోంచి తుడిచెయ్. తమ భార్యల ప్రవర్తన పట్ల అనుక్షణం అనుమానిస్తూ గుటకలు మింగుతూ జీవితాల్ని వెళ్ళబుచ్చే కొందరి భర్తలకన్నా నేను ఎంతో అదృష్టవంతుణ్ణి. ధనార్జనకన్నా ధర్మ ప్రవర్తన ముఖ్యం అన్న సత్యాన్ని గ్రహించాను. నీలాంటి పతివ్రతలున్నంత కాలం ఈ దేశం పవిత్రంగానే ఉంటుంది." అంటూ ఆమె కాళ్ళమీంచి లేచి కళ్ళలోకి చూశాడు.

"గుడ్ ఇక నేవస్తాను. గుడ్‌నైట్" అంటూ అరవింద్ తృప్తిగా వెళ్ళిపోయాడు.

"నన్నూ, నా పాతివ్రత్యాన్ని ఎగతాళి చేయరుగా!" అంటూ ప్రకాష్ కళ్ళలోకి చూసింది లావణ్య.

"తాళి కట్టేది ఎగతాళి చేయడానికి కాదు కలకాలం చిలుకాగోరింకల్లా సంగీతం పాడుకుంటూ తాళం వేసుకోడానికి" అన్నాడు సంతోషంగా ప్రకాష్.

"పతితగానే నా జీవితం అంతమైపోతుందనుకున్న నాకు పెళ్ళి చేసుకొని, పతివ్రతగా పేరు తెచ్చుకునే అవకాశాన్ని కలిగించిన మీకు ఎప్పుడూ కృతజ్ఞురాలిగానే ఉంటాను" అంది అతని కాళ్ళకు నమస్కరిస్తూ లావణ్య.

"చీరవేసి, చేరదీసినందుకు మహా ఇల్లాలిగా పేరు కొట్టేశావ్. పద పద ఇంకా కొంచెం రాత్రే ఉంది" అంటూ లావణ్యతో పాటు పక్కమీద వాలాడు ప్రకాష్ బుద్ధొచ్చేలా చెంప పగలగొట్టిందనుకుంటూ.

